

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
8 పేజీలు | ఆదివారం | నవంబర్ 12,2023 | www.navatelangana.com

గెలిపిస్తే..అభివృద్ధి చేస్తాం

- మాకూ... అవకాశం కల్పించండి
- 10 ఏళ్లపాటు పాత వారిని చూశారు.
- ఒక సారి అధికారం ఇచ్చి చూడండి
- మొదటి సారి పోటీ పడుతున్న నాయకుల అభ్యర్థులు









తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మీరు ఇప్పటి వరకు రెండు పర్యాయాలు అవకాశాలిచ్చారు. ఈ ప్రాంత ప్రజలకు చేసేందేమి లేదు. ముఖ్యంగా గత పాలకులు నిర్మించిన ప్రాజెక్టులు తప్ప వీరు కొత్తగా చేసిందేమి లేదు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత నిరుద్యోగులకు, యువతకు ఒరిగేందేమి లేదు. ఇచ్చిన హామీలను మరిచిన నాయకులకు బుద్ధి చెప్పాలంటే మాకు ఒక సారి అవకాశం కల్పించండని మొదటి సారి ఎన్నికల బరిలో నిలబడుతున్న యువ నాయకులు ప్రజలను అభ్యర్థిస్తున్నారు. గద్వాల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ పడుతున్న సరిత తిరుపతయ్య, నారాయణపేట నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన చిట్టెం పర్నికారెడ్డి, అలంపూర్ నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా తలపడుతున్న వారంత మోదటి సారి ఎన్నికల రణరంగంలో నిలచారు. అలంపూర్ నియోజక వర్గం నుండి మాత్రమే బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేను మార్చింది. ఇక అక్కడి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా సంపతకుమార్ నిలిచారు. మిగిత అన్ని చోట్ల కొత్తవారినినే బరిలో నిలిపారు. అయితే విచిత్రమేమంటే అలంపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిని మాత్రమే మార్చి మిగితా వారిని పాతవారినే ఖరారు చేయడం గమనర్హం.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్
ప్రాంతీయ ప్రతినిధి









వివరాలు మధ్య పేజీలో...

ఓటు హక్కు వినియోగించుకోండి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఓటు హక్కు అయుదమని, ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రజలందరూ ఓటు హక్కు పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. . శనివారం సాధారణ ఎన్నికలలో సందర్భంగా ఓటు హక్కు వినియోగంపై ప్రజలలోపూర్తి అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలలో భాగంగా గద్వాలలోని రాజీవ్ మార్గ్ లో ఏర్పాటు చేసిన బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ మోడల్ లను ప్రారంభించారు. ఐ డి ఓ సి కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన "ఐ ఓటు ఫర్ సూర్ " అనే సెల్ఫీ పాయింట్ ను అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు కచ్చితంగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఓటు యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాఆయుధమని ఓటు వేయడం ద్వారా మంచి ప్రతినిధి ని ఎన్నుకోవచ్చుని అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని, ఎన్నికల్లో ఎలాంటి ధన, ప్రలోభాలకు లొంగకుండ స్వేచ్ఛా యుతంగా ఓటు ను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, డిపిఆర్ఓ చెన్నమ్మ ఎం.ఆర్ఓ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

వరి పంటకు నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి



జూరాల ఎడమ కాలువ పరిధిలోని వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లోని చివరి ఆయకట్టులో ఎండిపోయిన వరి పంటకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జూరాల ఎడమ కాలవ ద్వారా వీపునగండ్ల మండలంలోని తూముకుంట, సంపత్ రావు పల్లి, సింగోటం, కొండూరు ప్రాంతం, చిన్నబాయి మండలంలోని కొప్పు నూరు, చెల్లెపాడు, అయ్యవారిపల్లి, కాలూరు, చిన్నమారు, పెద్దమారు, పెద్ద దగడ గ్రామాలలో దాదాపు పదివేల ఎకరాల వరి పంట పూర్తిగా ఎండిపోయిందని, దీంతో గొర్రెలను మేపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, నీటిపారుదల శాఖ నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోయి కోట్ల రూపాయలు నష్టపోయారని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ నాయకత్వంలో ప్రతినిధి బృందం, రైతులు కలిసి వెల్టూరు, చిన్నమారు గ్రామాలలోని ఎండిపోయిన వరి పంటలు పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు వరి పంటకు ఎకరాకు 35 వేలు, వాణిజ్య పంటలకు 75 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. లేని యెడల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం ఆంజనేయులు, మండల కార్యదర్శి రాజేందర్ గౌడ్, జి వెంకటయ్య, కురుమూర్తి, దర్గా స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి

వనపర్తి : వనపర్తి నియోజకవర్గం లో ఎన్నికలు సజావుగా జరిగేలా పాటిష్టంగా ఏర్పాట్లు చేయాలని ఎన్నికల పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ సోమేష్ మిశ్రా సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి తో కలిసి ఎన్నికల పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ సోమేష్ మిశ్రా ఐ. ఏ.ఎస్, పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా, ఐ.పి.ఎస్ వనపర్తి జిల్లా ఎస్ పి కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. జిల్లాలోని సీసీ టీవీ సర్వేలన్స్, పోలీస్ బద్రతా వ్యవస్థ, పని తీరును జిల్లా ఎస్పి రక్షిత కే మూర్తి వివరించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం కళశాలలో ఏర్పాటు చేసిన ,102, 103 పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. చిట్యాలలోని వ్యవసాయ మార్కెట్ గోదాంలలోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్లో, రక్షణ నిగా వ్యవస్థలను పరిశీలించారు. మౌలిక సదుపాయాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు., ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు లేక నిలిచిపోయిన జీపీ భవనం



బాలానగర్ : కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పంచాయతీ భవనాలను పక్కనే ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం కొత్త పంచాయతీ భవనాలను నిర్మించాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గ్రామపంచాయతీకి నిధులను మంజూరు .చేశారు. నిధులు లేక అర్ధాంతంగా ఆగిపోయిన పంచాయతీ భవనాలు ఎన్నో ఉన్నాయి హిమాచపూర్,పెద్ద రేవెల్లి,అగ్రహారం పొట్లపల్లి .తోపాటు పలు గ్రామాలలో పంచాయతీ భవనాలకు విధులు లేక పోయాయి ఈ భవనాలు పూర్తి అయ్యేది ఎప్పుడు సర్పంచుల పదవీకాలం కూడా పూర్తికావస్తున్న భవనాలు మాత్రం అసంపూర్తిగానే మిగిలిపోయిన. రాజాపూర్, గౌతాపూర్ ,బోడ జానంపేట, కొన్ని గ్రామాలలో సర్పంచులు చొరవ తీసుకొని కొత్త పంచాయతీ భవనాలను ప్రారంభించుకున్నారు మరికొన్ని గ్రామాలలో స్థల వివాదం ఉండటంతో భవనాలను నిర్మించలేకపోయారు.

'నియోజకవర్గంలో నిశబ్ద విప్లవం రాబోతుంది '

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిశబ్ద విప్లవం రాబోతుందని, కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి గెలుస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు ఎం.సురేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో శ్రీనివాస్ గౌడ్ గెలుపు కోసం నేను కృషి చేస్తే, కాని నా ఆర్థిక, వ్యక్తిగత, రాజకీయ మూలాలను దెబ్బతీసినట్లు ఆరోపి ంచారు. పదేళ్ల నుంచి పాలమూరు ప్రజల్లో అభద్రతాభావం నెలకొందన్నారు. గతంలో ఎన్నికల్లో గెలిచినా, ఓ పార్టీలకతీతంగా కలిసిమెలిసి ఉండే వారన్నారు.

ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. భయ భ్రాంతులతో కాకుండా ప్రేమతో ప్రజలను మనస్సు గెల వాలన్నారు. 2014 ఎన్నికల్లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి కొద్ది ఓట్లతో ఓడిపోయారని, ఈ ఎన్నికల్లో యెన్నం గెలుపులో తనవంతు పాత్ర పోషిస్తానని అన్నారు. సమావేశంలో నాయకులు ఎన్పీ వెంకటేశ్, లక్ష్మణ్ యాదవ్, వెంకటయ్య, ఫకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే కుల గణన చేపడుతాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కులగణన చేపట్టి దాని ప్రకారం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలుచేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనార్టీలను బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేసిందని ఆరోపించారు. మైనార్టీ డిక్లరేషన్ తో మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. మైనార్టీ వెల్ఫేర్ కోసం ప్రతి ఏడాది రూ.4వేల కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. రూ. 1000 కోట్లతో సబ్సిడీ రుణాలు అందిస్తామని తెలిపారు. మైనార్టీలు విద్యాశాతాన్ని పెంచడానికి ఎస్ఎస్సీ చదివే వారికి రూ.10వేలు, ఇంటర్ కు రూ.15వేలు, డిగ్రీ వారికి రూ.25వేలు, పీజీ వారికి రూ. లక్ష ప్రోత్సా హకంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్ మాట్లాడుతూ మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ అంటూ కేసీఆర్ మైనార్టీలను మోసం చేసినట్లు తెలిపారు. ఈనెల 9న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిక్లరేషన్ ను ప్రకటించినట్లు తెలి పారు. మైనార్టీ డిక్లరేషన్ కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు ఎన్పీ వెంకటేశ్, చంద్రకుమార్ గౌడ్, సురేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్ అజ్మత్అలీ, జహీర్, ఫక్రు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన మేడిగడ్డ మాజీ సర్పంచ్

బాలానగర్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా బాలానగర్ మండల పరిధిలోని మేడిగడ్డ తాండకు చెందిన గ్రామ సర్పంచ్ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ శనివారం సాయంత్రం జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిరుద్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరినట్లు ప్రకటించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో తమకు గుర్తింపు లేదని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు కిషన్ నాయక్ గ్రామ మహిళలు మూకుమడిగా పార్టీలో చేరారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ నాయక్. మాజీ మండల అధ్యక్షులు ఆది రమణారెడ్డి హరి సింగ్ నాయక్ ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని గుండ్లపోట్లపల్లి గ్రామపంచాయతీలో వి.గుణ్య నాయక్ (45) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ధార రమేష్, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి మడేమోని శ్రీను, వార్డ్ మెంబెర్ యాదయ్య, శేఖర్, ధార నాగరాజు, రవి కూమార్, శేఖర్, శివకుమార్, సత్యం, కృష్ణయ్య, లింగ్య నాయక్, కిషన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, తార సింగ్, నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో పలువురు యువకులు చేరిక



నవతెలంగాణ- రాజాపూర్ /బాలానగర్

రాజాపూర్ మండలంలోని నాన్ చెరువు తండా గ్రామపంచాయతీ నుంచి పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి సమక్షంలో శంకర్ నాయక్, రోడ్డ శ్రీను, జటావత్ సంతోష్ నాయక్, ఏర్పుల నరేష్, ఎరుపుల యాదగిరి, మరియు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌరి రవి నాయక్, యూత్ వింగ్ అధ్యక్షుడు బంగారి వెంకటేష్, శంకర్ నాయక్, వార్డ్ మెంబెర్ రోడ్డ రమేష్, యువ నాయకులు గణేష్ నాయక్, రాము నాయక్ పాల్గొన్నారు.

ప్రజల్ని నా కుటుంబ సభ్యుల్లా చూసుకుంటా

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నియోజకవర్గంలోని ప్రజలందరినీ తన కుటుంబ సభ్యుల వలె భావిస్తానని... అందుకే వారికి 24 గంటలు 365 రోజులు సేవ చేస్తూనే ఉన్నానని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కుల మతాలకతీతంగా ప్రజాసేవ చేసేందుకే తాను రాజకీయాలకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సీనియర్ బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు డి చెన్నకేశవరావు, శంకర్, శరత్, డాక్టర్ అజరుద్దీన్, నరసింహ నాయక్, నరేష్, విజయ్ సహా సుమారు 100 మందికి పైగా మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మనిషి మాట్లాడుతూ... తన గెలుపు కోసం కష్టపడి పని చేస్తున్న సయ్యద్ ఇబ్రహీంకు కృతజ్ఞతలు తెలిపారు. గత పదిహేళ్లుగా జరుగుతున్న అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే లక్ష ఓట్లకు పైగా మెజారిటీతో



గెలిపించాలని... అందుకు కార్యకర్తలు అంతా తీవ్రంగా కృషి చేయాలని మంత్రి కోరారు. యువత స్థానికంగానే ఉద్యోగాలు చేసుకోవాలని ఉద్దేశంతో ఐటీ టవర్, లిథియం గిగా ఇండస్ట్రీ, ఫుట్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముంబాయి, దుబాయ్, పుణె వంటి దూర ప్రాంతాలకు వలస వెళ్లకుండా స్థానికంగానే వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు. షాద్నగర్ వరకు విస్తరిస్తున్న మెట్రోను మహబూబ్ నగర్ వరకు తీసుకువస్తామన్నారు.గత పదేళ్లుగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ లో ఎంతో అభివృద్ధి జరుగుతోందని... అభివృద్ధి ఆగకూడదు అంటే మంత్రికి మరోసారి గెలిపించాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత సయ్యద్ ఇబ్రహీం అన్నారు. మంత్రి గెలుపు కోసం తామంతా కష్టపడి పని చేస్తామని తెలిపారు. మద్యం, డబ్బు ప్రభావానికి లోను కాకుండా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.మైనార్టీ నేతలు షబ్బీర్, ఇబ్రహీం, సమద్ ఖాన్, మోసిన్, ఇమ్రాన్, హనీఫ్, మహమ్మద్ అలీ సన తదితరులు పాల్గొన్నారు

'హామీలన్నీ మేము నెరవేరుస్తాం '

నవతెలంగాణ- బాలానగర్

జడ్చర్ల నియోజకవర్గంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని హామీలు హామీలుగానే మిగిలిపోయాయని శంకుస్థాపనలకే పరిమితమైన టిఆర్ఎస్ ప్రభుత్వమని జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. శనివారం బాలా నగర్ మండల పరిధిలోని ఎమ్మాజీపూర్ గాంధీ పాలెం, లింగారం .పెద్ద రేవెల్లి,చిన్న రేవెల్లి. తిరుమలగిరి, మొదంపల్లి, బోడ జానంపేట,గౌతాపూర్, బాలానగర్, పెద్దయిపల్లి ,కేతిరెడ్డిపల్లి గ్రామాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోకి వస్తుంది వారిచ్చిన హామీలన్నీ మేము నెరవేరుస్తామని హేమాజీపూర్ గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం భాగంగా ఆయన అన్నారు. ఏ గ్రామంలో చూసిన అభివృద్ధి శూన్యంగానే కనిపిస్తుందని ఆయన అన్నారు. జాతీయ రహదారి బూరుగుల గేటు నుండి హేమాజీపూర్ వరకు రోడ్డు అద్వాన్నంగా తయారయిందని ఈ గుంతల మయాం రోడ్డుకు ఫ్యాషన్ కూడా వేయని పరిస్థితుల్లో ఉన్నారని ఆయన అన్నారు. బాలానగర్ మండల కేంద్రం జాతీయ రహదారి నుండి పెద్దరేవెల్లి వరకు డబల్ రోడ్డు మంజూరు అయ్యిందని అన్నారు కానీ ఆ రోడ్డు పనులు ఏమైంది అని ప్రశ్నించారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని హడావుడిలో శంకుస్థాపనలు చేశారని ఆయన అన్నారు. బీసీ బందు



ఏమైంది బీసీలకు ఒకరి కూడా లక్ష రూపాయల బందు ఇవ్వలేని ప్రభుత్వం కేవలం మొక్కుబడిగా ఇస్తారా అని ప్రశ్నించారు.గృహలక్ష్మి అన్నారు దరఖాస్తులు స్వీకరించారు ఆఫీసులో మూలకు పడేశారు గృహలక్ష్మి కోసం ఎదురుచూస్తున్న మహిళలు. దళిత బంధు అన్నారు 10 లక్షలు ఒక యూనిట్ ఇస్తే మిగతా దళితులు ఏం కావాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాహుల్ గాంధీ సోనియా గాంధీ అమలు చేసిన ఆర సూత్ర పథకాలను అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. సాధు వెంకట్రెడ్డి .మాజీ మండల అధ్యక్షుడు ఆది రమణారెడ్డి .వెంకటేశ్వర్ రెడ్డి. బాలానగర్ సర్పంచ్ తిరుపతి. హరి సింగ్ నాయక్. నరసింహారెడ్డి. తోపాటు పలువురు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ ద్వారానే మైనార్టీల సంక్షేమం

కల్వకుర్తి : కాంగ్రెస్ పార్టీ ద్వారానే మైనార్టీల సంక్షేమం సాధ్యమవుతుందని సిడబ్ల్యుసి సభ్యులు, ఎంపీ నాసిర్ హుస్సేన్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన మైనార్టీ డిక్లరేషన్ విడుదల కార్యక్రమంలో మరో సిడబ్ల్యుసి సభ్యులు వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాసిర్ హుస్సేన్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సమగ్రతను కాంగ్రెస్ పార్టీ కాపాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న చేరికల పర్వం

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుడిమేఘా రెడ్డి గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి రేవల్లి యాదవ్ సంఘం ప్రెసిడెంట్ పర్వతాలు సంఘం సభ్యులు సుల్తాన్ యాదవ్ సుధాకర్ యాదవ్ శాంతయ్య యాదవ్ రాజు యాదవ్ , మల్లేష్ యాదవ్ శ్రీకాంత్ యాదవ్ రాములు యాదవ్ మరియు తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం వైస్ ప్రెసిడెంట్ సురేష్ యాదవ్ సంఘం సభ్యులు సుధాకర్ యాదవ్ శ్యాం సుందర్ యాదవ్ పోల్కే పహాడ్ మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి గారు పాల్గొన్నారు.

గిరిజన సంఘాల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ రాజాపూర్

బాలానగర్ మండలంలోని గ్రామపంచాయతీ ఏడుగుట్టల తండా మరియు జగనా తండా గిరిజన సంఘల యువ నాయకులు మెకానిక్ సంఘాల నాయకులు బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారి ఆధ్వర్యంలో దాదాపుగా 21 మంది బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుంజుకున్నారు. జైనింగ్ అయిన వారందరికీ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాధాహరణంగా ఆహ్వానించారు. అనంతరం యువ నేత అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ ఏడుగుట్టల తండా గ్రామపంచాయతీ లోని గిరిజన సంఘాల యువకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన అభివృద్ధి పనులకు చూసి, బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మోసపూరితమైన కాంగ్రెస్ పార్టీ వద్దు మూడు గంటల కరెంటు వద్దు వారి హామీలనుకు గ్యారెంటీలు లేదు, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ పార్టీ మాకు ముద్దు,అని తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ సంఘ్ మండల అధ్యక్షులు జె రమేష్ నాయక్, వార్డ్ మెంబర్ లక్ష్మణ్,కె వెంకట్, ఎన్ తుల్చ, కే హాథిరామ్, జె హీరు, జే హాతిరామ్,జె విజయ్ బాబు, గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు జె హరిలాల్,జె శ్రావణ్,కె దస్రు, జె సోమ్లా, ఎన్ చందర్ , రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

గద్వాల, నారాయణపేట

ఆదివారం | నవంబర్ 12,2023 | www.navatelangana.com

నామినేషన్ల పరిశీలనకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

ఈనెల 13న జరిగే నామినేషన్ల పరిశీలన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శనివారం మక్తల్, నారాయణపేట ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయాలను సందర్శించి దిశా నిర్దేశం చేశారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను ఈనెల13న సోమవారం పరిశీలించేందుకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి పరిశీలించాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం స్క్రూట్ ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు మయాంక్ మిత్తల్, రాంచందర్, అదనపు



కలెక్టర్ అశోక్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత కేసీఆర్

- 24 గంటలు కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- మరింత అభివృద్ధి, సంక్షేమనికి సహకారాని అందించండి

నవతెలంగణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలో పార్చర్ల, సోంపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ బలపరిచిన, గద్వాల అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామాలలో కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు అలాగే ఎన్నికల కొత్త మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేస్తూ ప్రచారంలో తీసుకెళ్తున్నారు. ధరూర్ మండలం పార్చర్ల, సోంపురం గ్రామలా బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. సవారమ్మ అమ్మవారిని, వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మట్లాడుతూ గతంలో ఎన్నడు లేని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు కేసీఆర్ ప్రవేశపెట్టిన అన్ని పథకాలు అద్భుతమైనవని తెలంగాణ సగర్వంగా చెబుతుంది. కొత్త మేనిఫెస్టోకు మరింత ప్రజాదరణ వస్తుంది. గతంలో రైతు భీమా రైతుకు మాత్రమే ఇచ్చాం. కానీ ఇప్పుడూ ఏ కారణం చేతనైన కుటుం



బంలో ఎవరైనా మరణిస్తే ఆ ఇంటిని ఆదుకు నేందుకు బీఆర్ఎస్ అమలు చేస్తామంటున్న కేసీఆర్ బీమా సర్వత్ర హర్షం వ్యక్తమవుతున్నది. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు కెసిఆర్ ధీమా ప్రతి ఇంటికి బీమా రూ.5లక్షల ఈ పథకం వర్తింపచేస్తామని పేర్కొనడం పేదల్లో భరోసా నింపుతున్నది. గులాబీ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అన్ని అంశాలకు మద్దతు వెల్లువెత్తుతున్నది. ముఖ్యంగా రూ.400కే గ్యాస్ సిలిండర్ అందించే పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతుందనే సంతోషం ప్రజలు వ్యక్తం చేస్తున్నా రన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో అభివృద్ధి కావడం జరిగింది ప్రతి గ్రామానికి కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం భవిష్యత్తులో మరొకసారి అవకాశం ఇస్తే గ్రామాలలో మరింత అభివృద్ధి చేసుకొని రాష్ట్రస్థాయిలో గద్వాల నియోజక వర్గం గ్రామాలు అగ్రస్థానంలో నిలిచే విధంగా కృషి చేస్తామని. నవంబర్ 30 తేదీన జరగబోయే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు ఈశ్వరయ్య మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, సర్పంచ్ సవారమ్మ, ఎంపిటిసి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, కో-ఆప్షన్ నెంబర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఆంజనేయులు, నర్సింహులు ఎస్సీ సెల్ అధ్యక్షుడు అబ్రహం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్ సుధాకర్ రెడ్డి, విజయ రెడ్డి, రాజారెడ్డి, రాఘవేందర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు , సురేందర్ రెడ్డి, డి.ఆర్ శ్రీధర్ రామన్న, కురువ శ్రీనివాసులు గోవిందు రెడ్డి, శ్రీకాంత్ గౌడ్,వెంకటరామిరెడ్డి, రఘునాథ్ రెడ్డి, రాజు , ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి , ప్రవీణ్ , నాయకులు , కార్యకర్తలు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి : ఎమ్మెల్యే

ఊట్కూర్ : ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ప్రజల సేవ చేయడమే తన లక్ష్యమని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడంలో తన వంతు కృషి చేయడం



జరుగుతుందని మక్తల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కొల్లూర్ గ్రామంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో ఏదో విధంగా అందుతుందన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఇప్పుడు ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా వివరించారు. మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ఓటర్లకు సూచించారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం మక్తల్‌లో చిట్టెం రామ్మోహన్ రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ముదిరాజు మేనిఫెస్టో చేర్చినందుకు హర్షం

మరికల్ : మండల కేంద్రంలో గజలమ్మ గడ్డయంతో శనివారం యువత మండలి ఆంజనేయులు ఆధ్వర్యంలో ముదిరాజ్‌లను మెనీపేస్టులో చేసినందుకు ముదిరాజ్ సం



ఘం సభ్యులు తెలిపారు. యువక మండలి ఆంజనేయులు మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గ చిరకాల స్వప్నం, యువత భవిష్యత్తు కోసం బీసీడీ గ్రూపు నుండి బీసీఏ గ్రూపుకు మార్పునకు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూడడం జరిగినది ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ముదిరాజుల బిడ్డల గుర్తించి భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ముదిరాజులను బీసీ-డి గ్రూప్ నుండి బిసి-ఏ గ్రూపునకు మార్పునకు నాంది పలుకుతూ కాంగ్రెస్ పార్టీ అదికారం లోనికి వచ్చిన వెంబడే అమలు చేసే విధంగా మెనిపేస్టోలో చేసినందుకు ముదిరాజ్ సంఘం నాయకులు ఆంజనేయులు సత్తయ్య, పెంట మీది రఘు, బొంత మొగులయ్య , జింగిడి రవి, కార్యక్రమంలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

ఎల్ఈడీ లైట్లు వితరణ

వీపనగండ్ల : మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో శ్రీ కోటగుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి అమావాస్య రోజు అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కరెంటు సౌకర్యం లేకపోవడం విషయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ దృష్టికి తీసుకెళ్లడంతో వారి సహకారంతో 120 వాట్స్‌తో నాలుగు ఎల్ఈడీ లైట్లు శనివారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పూజారి వెంకటేశ్వరచారికి లైట్లను పంపిణీ చేశారు. సందర్భంగా ఆలయ పూజారి జూపల్లి అరుణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తూముకుంట సింగిల్ విండో డైరెక్టర్ పెంటయ్య, కాంగ్రెస్ గ్రామ నాయకులు వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, అఖిల్, కల్వరాల నరసింహ, రాముడు, రమేష్ గౌడ్, వెంకట్, మధుగని నరసింహ, శ్రీకాంత్, కుర్మయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన ఎంపీటీసీ కుమారుడు

ధరూర్ : గద్వాల నియోజక వర్గం ధరూర్ మండల పరిధిలోని మన్నాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి సొంత గూటికి చేరిన



మల్దకల్ ఎంపీ టీసీ జయమ్మ నరసింహులు కుమారుడు తిరుమల బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే గారు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయ కులు అజయ్, పరశురాముడు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోస్గి

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అందించి వారి అభివృద్ధికి కృషి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాచారం, చంద్రవంచ, కొత్తపల్లి, తొగాపూర్, ముక్తిపాడు, ముంగిమల్ల, ముశ్రీఫా, బొలోనపల్లి, పీసీ తాండాలలో ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్లను నమ్మొద్దు ఎన్నికల అప్పుడు వస్తుంటారు.. పోతుంటారు. ఆరు గ్యారంటీలు అని చెప్తున్న కాంగ్రెస్ పార్టీ ముందు పక్క రాష్ట్రం కర్ణాటకలో పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాలుగున్నర సంవత్సరాలు అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి పరచుకొని నేడు డబ్బులకు అమ్ముడుపోయిన నాయకులు మళ్లీ ఓటు అడగడానికి వస్తే నిలదీయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంపద పెంచాలి. ప్రజలకు పంచాలనే నినాదంతో సంక్షేమ పథకాల అభివృద్ధికి సమాన ప్రాధన్యత ఇచ్చిన ఘనత



కేసీఆర్దే అని తెలిపారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రతి ఇంటికి ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆసరా పెన్షన్లు రూ.2016 నుంచి రూ. 5016 వరకు పెంచారాని, దివ్యంగులకు రూ.4016 నుంచి రూ.6000లకు వరకు పెన్షన్లు పెంచిన ఘనత ఒక్క బీఆర్ఎస్ పార్టీకే చెందిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెల్ల కార్డు కలిగిన ప్రతి ఇంటికి రైతు భీమా తరహాలోనే ఎస్.ఐ. సి.ద్వారా రూ.5లక్షల జీవిత భీమా కల్పిస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన 100 శాతం ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాప రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, జడ్పిటిసి ప్రకాష్ రెడ్డి, వాయిస్ ఎంపీపీ సాయిలు, హనుమంత్ రెడ్డి, ఉన్నారు.

శంఖారావం మోగించిన సరితమ్మ

నవతెలంగాణ- గట్టు

మండల పరిధిలోని బోయల గుడ్డెం గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితమ్మ ప్రచార శంఖారావం మోగించారు. సరితమ్మను గ్రామస్థులు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు అంతాం పలకలని సరితమ్మ పిలుపునిచ్చారు. గ్రామానికి చేరిన కాంగ్రెస్ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా అంతంపల్లి గ్రామస్థులు సరితమ్మకు ఘన స్వాగతం పలికారు. పురవీధులలో సరితమ్మ ప్రచారం నిర్వహిం చారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎక్కడ కుడా నిరుపేద కుటుంబానికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను అభివృద్ధి సంక్షే మం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి మీ బహుజన బిడ్డగా వచ్చిన నన్ను ఆశీర్వదించాలని సరిత మ్మ గ్రామస్థులను అభ్యర్థించారు. కార్యక్ర మంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్‌లో దీపావళి సంబరాలు

ఊట్కూర్ : మండల పరిధిలోని ఎర్గట్‌పల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో శనివారం ముందస్తుగా దీపావళి సంబరాలు అంగన్వాడి టీచర్ ఆయా చిన్నారులు జరుపుకున్నారు. సెంటర్లో దీపావళి సంద ర్భంగా ముగ్గులు వేసి దీపాలు వెలిగించి టపాసాలు కాల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రిబాయి ఆయా మంజుల సెంటర్ చిన్నారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మక్తల్ సమస్యల పుట్ట

- 150 మీటర్ల రాయితీయలేని అసమర్థ ఎమ్మెల్యే చిట్టెం
- నేను ఎమ్మెల్యేగా గెలిచిన 6 నెలల్లోనే రాయితీసి కాల్వ పూర్తి
- నాటి ఇందిరమ్మ ఇండ్లు తప్ప డబల్‌బెడ్ రూములు శూన్యం
- మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిట శ్రీహరి





నవతెలంగాణ–
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన నాయకులు మక్తల్ నియోజకవర్గ సమస్యలు పూర్తిగా మరిచారు. ముఖ్యంగా 150 మీటర్ల రాయిని తీయలేకపోవడం వల్ల 25 వేల ఎకరాలకు సాగునీరు 12 గ్రామాలకు తాగునీరు అందడం లేదు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన 6 నెలల్లో సంగబండ రాయిని తొలగించి సాగు, తాగు నీటిని అందించేలా కృషి చేస్తానని మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిట శ్రీహరి అన్నారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయన మాటల్లోనే...మక్తల్ నియోజకవర్గం సమస్యల పుట్టగా మారిందన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు సంపాదన మీద ఉన్న ద్యాస అభివృద్ధిపై లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే 26 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాం. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గానికి ఒక ఇల్లు అయినా రాలేదు. అనేక జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశామన్న పాలకులు ఆత్మకూరు, మక్తల్‌ల రెవెన్యూ డివిజన్ కేంద్రాలుగా ఎందుకు ఏర్పాటు చేయలేదు. నేను ఎమ్మెల్యేగా గెలిచి మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు ఆర్డీఓ కేంద్రాలుగా ఏర్పాటు చేస్తాను. కేజీ నుండి పీజి వరచు ఉచిత విద్య అందిస్తామంటున్న బీఆర్ఎస్ నాయకులు ఇప్పటి వరకు మక్తల్‌కు ఒక డిగ్రీ, బాలికలకు ఇంటర్ కళాశాలలు ఎందుకు ఏర్పాటు చేయలేదు. 9 ఆర్ఆర్ఆర్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు లేవు. వీరికి ఎకరాకు రూ. 30 వేలు మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు ఎకరం ఖరీదు రూ. 40 లక్షలు అయ్యింది. వీరికి ఇప్పటికైనా వీరందరికి సరైన నష్టపరిహారం అందజేయాలి. ముఖ్యంగా 69 జీఓ అమలు చేయడం లేదు. సంగం బండ నుండి జయమ్మ చెరువుకు సాగు నీరు ఇస్తే... సులభంగా ఉంటుంది. అలా గాకుండా పాలమూరు రంగారెడ్డి ద్వారా జయమ్మ చెరువును నింపాలని చూడం అశాస్త్రీయంగా ఉంటంది. జయమ్మ చెరువుకు నీరు నింపకపోవడం వల్ల ఉట్కూరు తధితర ప్రాంతాలకు సాగునీరు అందడం లేదు. మక్తల్ పట్టణంలో కనీసం పోస్టు మార్టం రూమును నిర్మించ లేకపోయారు. ఈ ప్రాంతంలో పుట్టిన వాన్ని నన్ను గెలిపిస్తే... మక్తల్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేస్తాను. నియోజక వర్గ అభివృద్ధి నిధులు సైతం పైర్తి స్థాయిలో ఖర్చు చేయలేదు. కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఒక వైపు ఆందోళనలు చేస్తుంటే కాటన్ మిల్‌ను మూత పడేశారు. ముఖ్యంగా ఇతనాల్ కంపెనీ ఏర్పాటు చేసే ముందు కంపెనీ గురించి ఈ ప్రాంత ప్రజలకు అవగహన కల్పించాల్సి ఉంది. అలా గాకుండా ఎమ్మెల్యే అవగహన రాహిత్యం వల్ల కంపెనీ నిర్మాణ పనులు ఆపాలని ఆందోళన చేస్తున్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సమస్యల పుట్టగా ఉన్న మక్తల్‌ను అభివృద్ధిలో ముందు వరసలో నెలబెడతాము. ఈ ప్రాంత ప్రజలు విజ్ఞులు పాలకుల విదానాలు గమనిస్తున్నారు. ఎవరిని గెలిపించాలో వారికి ఇప్పటికే నిర్ణయించు కున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ చిత్తుగా ఓడిపోవడం ఖాయం.

డిసెంబర్ 4న చలో ఢిల్లీని విజయవంతం చేయండి

నవ తెలంగాణ –
మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దళితుల హక్కుల కోసం రాజ్యాంగం పరిరక్షణ కొరకు డిసెంబర్ 4న చలో ఢిల్లీ చలో విజయవంతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల కురుమయ్య . తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ తెలిపారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత పాలమూరు దళితవాడలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సంతకాల సేకరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వముకేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై గిరిజనులపై ఆదివాసులదళితులపై దాడుల్లో దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు విపరీతంగా పెరిగాయని అన్నారు. భారత రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా బిజెపి ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటికేసును మార్చే యోజనలో మోడీ ప్రభుత్వం ఉందని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసి వారి అభ్యున్నతి కొరకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా దళిత సామాజిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించి డిసెంబర్ 4న రాష్ట్రపతి ద్రౌపతి మురుము గారికి కోటి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ భారీ ఎత్తున జరిగే సామాజిక ఉద్యమంలో దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు సంతకాల సేకరణ కార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణు.వేణు శ్రీనివాసు లక్ష్మయ్య రాము గణేష్ పాల్గొన్నారు.

పర్మిట్ రూమ్ లేకుండా మద్యం అమ్మకాలు ?

- ఎన్నికల కోడ్, నిబంధనలు తెల్వద్ వైన్స్ యజమాన్యం
- నిద్రలో ఎక్సైజ్ శాఖ






నవతెలంగాణ–ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ దుర్గ వైన్స్ యజమాన్యం రాష్ట్రంలో ఎన్నికల నియమావళి ఉన్న ఎక్సైజ్ అధికారులు మద్యం అమ్మకాలు సరఫరా పరిమితికి మించి తరలించ వద్దని ఎన్నికలవేళ మద్యాన్ని అరికట్టాలని ఎన్నికల అధికారులు పలుమార్లు ఆదేశాలు జారీ చేసిన వైన్స్ యజమాన్యం మాకు ఎలాంటి నీయామ నిబంధనలు లేవు అంటూ మాకు ఇప్పటి వరకు ఎవ్వరు చెప్పలేదు అని బహిర్గతంగా మాట్లాడుతూ మద్యం బెల్టు షాపులకు కాటన్లలో పరిమితికి మించి సంచులలో విక్రయించి ఎన్నికల హడావిడి ఆసరా చేసుకోని కాసుల వర్షం కాజేస్తున్నారు. పరిమితికి మించిన మద్యం అమ్మకాలు ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసైగలలో ఈ వ్యవహారం నడుస్తున్నట్లు కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అందుబాటులోకొచ్చి నెల రోజులు గడుస్తున్న ఎక్సైజ్ శాఖ, వైన్స్ యజ మాన్యం తెలిసి తెలవనట్లు వ్యవ హరిస్తున్నారు. ఇదిలా ఉండగా వైన్స్ షాపు అనుమతితో పాటు పర్మిట్ రూమ్ ఏర్పాటు చేయకపోవడం పట్ల మద్య వినియో గదారులు మద్యం కొనుగోలు చేసి బహిరంగ ప్రదేశాలలో రోడ్లపై ఇండ్ల మద్యలో ప్రభుత్వ ఆఫీసుల దగ్గర ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించి వీరంగం సృష్టించిన మందుబాబులు చూసిన ప్రజలు, మహిళలలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పర్మిట్ రూమ్ ఏర్పాటు చేసి పూర్తిగా వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోని ఎక్సైజ్ శాఖ అధికారులను మద్యం ప్రియులు, వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మద్యం పరిమితికి మించి అమ్మకాలు జరిపిన ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులకు దృష్టికి ఆధారాలతో తీసుకుపోయిన ఏమాత్రం చలనం లేని విధంగా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా మేలుకొని మద్యం పరిమితిని మించకుండా అమ్మకాలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

బెల్ట్ షాపులు తనిఖీలు చేస్తున్నాం



రెగ్యులర్‌గా రూట్ వాచ్ చేస్తున్నాం బెల్ట్ షాపులు తనకిలు చేస్తున్నాం ఉప్పు నుంతల మండలంలో 12 కేసులు రాశాం బెల్ట్ షాపులు ఇన్స్పెక్షన్ చేస్తాం నిఘా పెట్టి కాటన్ లలో పట్టుపడితే షాపు పైన కేసు రాస్తాం
ఎక్సైజ్ శాఖ సీఐ, బారిగెల జనార్ధన్

గెలిపిస్తే..అభివృద్ధి చేస్తాం

- మాకూ... అవకాశం కల్పించండి
- 10 ఏళ్లపాటు పాత వారిని చూశారు.
- ఒక సారి అధికారం ఇచ్చి చూడండి
- మొదటి సారి పోటీ పడుతున్న నాయకుల అభ్యర్థులు



తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మీరు ఇప్పటి వరకు రెండు పర్యాయాలు అవకాశాలిచ్చారు. ఈ ప్రాంత ప్రజలకు చేసిందేమి లేదు. ముఖ్యంగా గత పాలకులు నిర్మించిన ప్రాజెక్టులు తప్ప వీరు కొత్తగా చేసిందేమి లేదు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత నిరూద్యోగులకు, యువతకు ఒరిగేందేమి లేదు. ఇచ్చిన హామీలను మరిచిన నాయకులకు బుద్ధి చెప్పాలంటే మాకు ఒక సారి అవకాశం కల్పించండని మొదటి సారి ఎన్నికల బరిలో నిలబడుతున్న యువ నాయకులు ప్రజలను అభ్యర్థిస్తున్నారు. గద్వాల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ పడుతున్న సరిత తిరుపతయ్య, నారాయణపేట నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన చిట్టెం పర్నికారెడ్డి, అలంపూర్ నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా తలపడుతున్న వారంత మోదటి సారి ఎన్నికల రణరంగంలో నిలచారు. అలంపూర్ నియోజక వర్గం నుండి మాత్రమే బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేను మార్చింది. ఇక అక్కడి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా సంపతకుమార్ నిలిచారు. మిగిత అన్ని చోట్ల కొత్తవారినినే బరిలో నిలిపారు. అయితే విచిత్రమేమంటే అలంపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిని మాత్రమే మార్చి మిగితా వారిని పాతవారినే ఖరారు చేయడం గమనర్హం.
నవతెలంగాణ–మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దీవించండి ...అభివృద్ధిచేస్తా



నేను కొత్తగా రాజకీయాల్లోకి వచ్చాను. పాలకుల ఎత్తులు జిత్తులు తెలి యవు. డాక్టరుగా జీవితం మొదలు పెట్టి ఇప్పు డు రాజకీయాల్లోకి అడుగు పెడు తున్నాను. మానాన్న సర్ప ంచుగా ఎంపీపీగా జడ్పీ చైర్మెన్ తో పాటు ఎమ్మెల్సీగా ఈ ప్రాంత ప్రజ లకు అనేక సేవలు అంది ంచారు. మాది రాజకీయ కుట ుంభం అయినా.. మొదటి సారి ఎన్నికల బరీలో ఉంటు న్నాను. నాకు అవకాశం కల్పిస్తే...అభివృద్ధి చేసి చూపెడతాను.
కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్తి నాగర్‌కర్నూల్

అవకాశమిస్తే.. అభివృద్ధి చేస్తాను




గతంలో నేను రెండున్నర ఏళ్ల ఎమ్మెల్యేగా ఉన్నాను. ఈ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయి. పట్టణం లో ఇళ్లులేని వారు అనేకం ఉన్నారు. ముఖ్యంగా దళిత బందు దళారీ బం దుగా మారింది. సొంత కార్యకర్తలకే ఇచ్చు కున్నారు. 1శాతం మందికి అయినా లబ్ధి చేకూరలేదు. నిజమైన పరిపాలన జరగడం లేదు. ఈ ప్రాంతంలో అవినీతి అరాచకాలు పెరిగిపోయాయి. అందుకే ఒకసారి అవకాశం ఇచ్చి చూడండి.
యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మహబూబ్‌నగర్

మక్తల్ ప్రాంత ప్రజలకు సేవ చేసే బాగ్యం కల్పించండి.



నేను బీసి సమాజిక వర్గానికి చెందిన వాడిని. మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికల బరిలో నిలి చాను. గతంలో ఈప్రాంత పాలకులు చేసిన అభివృద్ధి మీ కల్ల ముందే ఉంది. పదేండ్ల కాలంలో సంగం బండ దగ్గర ఉన్న 150 మీటర్ల బండరాయిని తీయ లేకపోయారు. ఇక వీరు మూడో సారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. నేను జడ్పీ చైర్మెన్‌గా అనేక సేవలు అందజేశాను. ఇక ఎమ్మెల్యేగా మొదటి సారి నిలబడుతున్నాను. అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.
వాకిట శ్రీహరి,
కాంగ్రెస్ అభ్యర్థి మక్తల్ నియోజకవర్గం

నాణ్యమైన విద్య అందించే ప్రయత్నం చేశాను



నేను విద్యావెత్తగా ఉండి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే ప్రయత్నం చేశాను. పేదలకు అనేక రకాలుగా రాయితీలు ఇచ్చాను. ఎవరైనా ఆపద కోసం చేయి చాపితే నేను కాదనకుండా తోచిన సహాయం చేశాను. గతంలో ఎమెల్సీగా పనిచేసిన అనుభవం ఉంది. కాని నేరుగా అభివృద్ధి చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. కల్వకుర్తి నుండి ఎమ్మెల్యేగా గెలిపించి మొదటి సారి శాసన సభకు పంపించి అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాను.
కసిరెడ్డి నారాయణరెడ్డి,
ఎమ్మెల్యే అభ్యర్థి, కల్వకుర్తి

మొదటి సారి ఎమ్మెల్యేగా బరిలో నిలిచాను ఆశీర్వదించండి



దేవరకద్ర నుండి నేను మొదటి సారి ఎమ్మెల్యేగా బరిలో నిలిచాను. ఎమ్మెల్యేగా గెలిచిన వారు కాంట్రాక్టు వ్యవస్థను బలోపేతం చేశారు తప్ప అభివృద్ధి చేయలేదు. కర్వేనా పనులు మూడేళ్లలో పూర్తి కావాలి. కాని ఎనిమిది ఏళ్లు దాటినా.. పనులు నత్తతో పోటీ పడుతున్నాయి. నేను ఎన్నికల్లో గెలిచిన తర్వాత తప్పనిసరిగా ప్రజల మనిషిగా జీవిస్తాను. న్యాయవాద వృత్తి నుండి వచ్చిన నేను అనేక సమస్యలకు పరిష్కారం చూయిస్తాను. ఒక సారి అవకాశం కల్పించండి.
గవినోళ్ల మధుసుదన్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్తి, దేవరకద్ర

ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూయిస్తాను



నేను రాజకీయాలకు కొత్తగా వచ్చినా.. ఈ ప్రాంత ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు పూర్తిగా అధ్య యనం చేశాను. మొదటి ఎన్నికల బరిలో నిలిచిన నాకు మీ సహకారం కావాలి. ఈ ప్రాంత నాయకుడు మంత్రిగా పనిచేసినా ఇప్పటికీ అనేక సమస్యలున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ,సీసీ రోడ్లు, తండాలకు బీటి రోడ్డు సౌకర్య లేదు.భూకబ్జాలు తప్ప ప్రజా సమస్యలు పట్టని నాయ కుడిని ఓడించి మొదటి సారి పోటీ పడుతున్న నాకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను.
అనిరుధ్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్చర్ల

గెలిపిస్తే... అభివృద్ధి అంటే ఏమిటో చూయిస్తాను



నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు అవకాశం కల్పించండి. ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేస్తున్న నాయకుడి గురించి నేను మీకు చెప్పనవసరం లేదు. విజ్ఞులయిన మీకు అన్నీ తెలుసు. నేను పెద్దమందడి ఎంపీపీగా ఉన్నాను. మొదటి సారి వనపర్తి ఎమ్మెల్యేగా బరిలో నిలిచాను. పారదర్శ పాలన జరిగేలా అవకాశం కల్పించండి. నేను గెలిచిన తర్వాత వనపర్తి పట్టణానికి నిజమైన సేవలు ఎలా ఉంటాయో చూయిస్తాను.
తూడి మేఘారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి, వనపర్తి

ఎలక్షన్స్ పై రంగోలితో అవగాహన



నవతెలంగాణ– వనపర్తి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై రంగోలి ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడీలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీల సూపర్వైజర్ ఎస్ సుజాత ఆధ్వర్యంలో ఏ డబ్ల్యు టి ఎస్ సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి పౌరుడు పౌరురాలు ఓటింగ్లో పాల్గొనాలని వివరించడమేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కును వినియోగించుకోవడం ద్వారా తమ సమాజం కోసం నీతి నిజాయితీ గల రాజకీయ నాయకుల ఎంపిక కోసం ఓటు హక్కు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు లోన్ కాకుండా సరైన నాయకున్ని ఎంచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. ఓటు హక్కు వినియోగం బాధ్యత గురించి తెలియజేసేందుకే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సెక్టార్ నుంచి అంగన్వాడీలు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో పెట్టాలి



నవ తెలంగాణ – మహబూబ్ నగర్

పవన నిర్మాణ కార్మికుల సమస్యలను ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు తమ మేని ఫెస్టోలో పెట్టాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయం ఇండస్ట్రియల్ లో అసెంబ్లీ ఎన్నికలు కార్మికుల మేనిఫెస్టో అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దీనికి పట్టణ అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య అధ్యక్షత వహి ంచారు. దీనికి జిల్లా ప్రధాన కార్యదర్శి వరదగాలన్నసిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తూ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని ఆలోచన చేస్తున్నదన్నారు. అందులోని డబ్బులను కాజేయాలని, బోర్డు ఎతి వేయాలని శతవిధాల ప్రయత్నం జరిగింది. వెల్ఫేర్ బోర్డు రక్షణ కోసం ఉధృత పోరాటాలు నిర్వహించామన్నారు. రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వం కరోనా కాలంలో 1004కోట్లు, బీసీ బందు కోసం 250 కోట్లు వెల్ఫేర్ బోర్డు నుండి తీసుకొని ఖర్చు చేయడము దుర్మార్గమన్నారు. తక్షణమే ప్రభుత్వం తీసుకున్న డబ్బులను వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులకు యాక్సిడెంట్ కేస్ కు పదిలక్షలు , సాధారణ మరణానికి 5 లక్షలు, డెలివరీకి పెళ్లి కానుకకు లక్ష రూపాయలు, ఇవ్వాలని.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి 2021 మేడే సందర్భంగా లక్ష బైకులు ఇస్తామన్న వాగ్దానం అమలు డిమాండ్ చేశారు. వచ్చే ప్రభుత్వం ప్రతి కార్మికుడికి బైకు, పెన్షన్, పిల్లలకు స్కాలర్షిప్స్, పనిముట్లు కొనుక్కోవడానికి సబ్సిడీతో రుణాలు, సొంత ఇల్లు నిర్మాణానికి 10 లక్షల సబ్సిడీ కూడిన రుణము, 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి 5000 పెన్షన్ ఇవ్వాలని. పెండింగ్లో ఉన్న అన్ని క్లైమ్ లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలోని 56 రకాల అనుబంధ రంగాల కార్మికులకు తక్షణమే పెండింగ్ క్లేములను విడుదల చేయాలని, రాజకీయ పార్టీలు పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి మేనిఫెస్టోలో పెట్టి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇందులో సీఐటీయూ పట్టణ నాయకులు రాజ్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి వరద లక్ష్మయ్య, హమాలి సంఘం నాయకులు పి వెంకట స్వామి, మోహన్, శ్రీను, శివ, రవి టైల్స్ అండ్ గ్రానైట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, చంటి బోయపల్లి, భవననిర్మాణ కార్మిక సంఘం జుర్రు సత్యం సత్యనారాయణ కొత్తపేట భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చంద్రయ్య, నర్సింలు, తిరుపతయ్య, ఆంజనేయులు, నాగేష్, వెంకటేష్, ఆంజనేయులు, కనకయ్య, మహేష్, అఫీస్ కార్యదర్శి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆగని మూగజీవాల మృత్యుఘోషలు

- మూగజీవాల ఉసురు తీస్తున్న సంచార పశు వైద్యశాలలు
- సమయానికి చికిత్స అందక కడుపుతో వున్న ఆవు మృతి
- వరుసగా 2వ ఘటన అయినా తీరుమార్చుకోని 1962 సిబ్బంది
- బాధ్యులపై చర్యలు తీసుకొని నష్టపరిహారం అందించాలి.
- రాఖా కృష్ణగౌడ్, చందాపూర్ బాధిత రైతు



నవ తెలంగాణ – అచ్చంపేట రూరల్

ఆపదలో వున్న ఆవు, దూడ ప్రాణాలు కాపాడాలంటూ వేడుకున్న రైతు గోస సంచార పశు వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి మూగజీవాల పాలిట మృత్యుఘోషగానే మిగిలిన ఘటన మరోమారు శనివారం నాడు అచ్చంపేట మండల పరిధిలోని చందాపూర్ గ్రామములో చోటు చేసుకుంది. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ, పాడి ఆధారమైన పశువుల సంరక్షణార్థం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సంచార పశువైద్యశాలలు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తమ జీవనాధారాల్కైన పశువుల ప్రాణాల ఉసురు తీస్తున్నవి. వివరాల్లోకి వెళ్తే చందాపూర్ గ్రామానికి చెందిన రైతు రాఖా కృష్ణగౌడ్ 6 నెలల కడుపుతో వున్న తన ఆవు గత రెండు రోజులుగా ఏమి తినకుండా అవస్థపడుతుండడంతో శుక్రవారం ఉదయం సంచార పశు వైద్యశాల 1962కు ఫోన్ చేసి విషయం చెప్పాడు. కాల్‌సెంటర్ వారు 10 గంటలకు సంబంధిత ఆంబులెన్స్ వారికి ఫోన్ ద్వారా రైతుతో మాట్లాడిరచగా ఆంబులెన్స్ సిబ్బంది మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామానికి వచ్చి వైద్యం చేస్తామని చెపి సమయం గడచిపోయినా ఎంతకు ఆంబులెన్స్ సిబ్బంది రాకపోవడంతో తిరిగి 1962కు కాల్ చేసి సిబ్బంది రాని విషయం చెప్పగా మధ్యాహ్నం 3 గంటల తరువాత సర్వీస్ చేయము, రేపు మరల ఫోన్ చేయండి అని ఫోన్ మధ్యలోనే కట్ చేశారు. సమయానికి చికిత్స అందక 6 నెలల గర్భంతో వున్న ఆవు రాత్రి 3 గంటలకు చనిపోయిందని రైతు కృష్ణగౌడ్ కన్నీటి పర్యంతమయ్యాడు.

వరుసగా ఇది రెండవ ఘటన

అంకిరోనిపల్లి గ్రామ యువ పాడిరైతు మూడావత్ చందులాల్ నాయక్ లక్షల్లో అప్పు చేసి తన వ్యవసాయపొలంలో పాడి పరిశ్రమ పెట్టి బర్లను కొనుగోలు చేసి పాడి రైతుగా ఉపాధి పొందుతూ జీవనం గడిస్తున్నాడు. అక్టోబర్ 22న సంవత్సరం వయస్సున్న బర్రెదూడ అస్వస్థకు గురికాగా ఇదే 1962 సంచాల పశువైద్య ఆంబులెన్స్‌కు ఉదయం ఫోన్ చేసిసమాచారం ఇచ్చినా సిబ్బంది సకాలంలో రాకపోవడంతో అట్టి దూడ ఆరోగ్యం విషమించడంతో రాత్రి 7 గంటలకు చనిపోయిన విషయం నవతెలంగాణా దినపత్రికలో ప్రచూరణ అయిన విషయం విధితమే.

రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం వుంది

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రైతుల పాడి, వ్యవసాయ మూగజీవుల ఆరోగ్య సంరక్షణకై చేపట్టిన సంచార పశు వైద్యశాలలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలవరకే పనిచేస్తాయన్నారు. తదుపరి సర్వీసు అందించబడవని 1962 కాల్‌సెంటర్ నిర్వాహకులు చెప్తున్నారు.

1962 సేవలను విస్తృతపరచాలి

పాడి, వ్యవసాయ జంతువుల ఆరోగ్యాన్ని కాపాడి, జంతు ఉత్పాదకతను పెంచడం ద్వారా పాడి సమృద్ధిగా పెరిగడం, తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సంచార పశువైద్యశాల అచ్చంపేట నియోజవర్గానికి ఒక్కటంటే ఒక్కటే వుండడంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలోకి సమయానికి చేరుకోకపోవడం ఒక సమస్య కాగా ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకే సర్వీసు వుండటం, మూగజీవాల ఆస్వస్థత విషమించడం వల్ల మూగజీవాలు మృత్యువాత బారిన పడుతున్నాయి. ప్రభుత్వం ఇట్టి సమయ పాలనను సవరించడంతో పాటు ఆంబులెన్స్ లను, సిబ్బందిని పెంచి రైతులకు అందుబాటులోకి తెచ్చి ఈ మృత్యుఘోషను నివారించాల్సిన అవసరం ఎంత్కైనా వుందని పలువురు ఆరోపిస్తున్నారు.

సిబ్బందిపై చర్యతీసుకోవాలి



ఆరు నెలల కడుపుతో వున్న నా ఆవు గత రెండు రోజులగా ఏమి తినకుండా అస్వస్థకు గురి కాగా తెలం గాణా ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖా ఆధ్వర్యంలో ఏర్పాడు చేసిన సంచార పశువైద్యశాల టోల్‌ఫ్రీ నెంబర్ 1962కు శుక్రవారం ఉదయం ఫోన్ చేసి సమస్యను తెలుపగా మధ్యాహ్నం 12 గంటల వరకల్లా వచ్చి చికిత్స చేస్తామని చెప్పి ఎంతకీ రాకపోవడంతో రాత్రి 3 గంటలకు నా ఆవు, కడుపులో వున్న 6 నెలల దూడ చనిపోయింది. చనిపోయిన ఆవు విలువ దాదాపు 50 వేల రూపాయల విలువ. దీనికి కారణమైన సిబ్బందిపై చర్యతీసుకోవడమే కాక, నష్టపరిహారము అందేలా, నాలాగా ఇంకో రైతు బలికాకుండా పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.
– రైతు రాఖా కృష్ణగౌడ్

బీఆర్ఎస్‌లో చేరికలు..

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి.నాగరాజు, ఎంపీటీసీ బెట్టరి రేణుక నాగరాజు, మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ బాల మల్లయ్య, మాజీ గొర్ల సంఘం అధ్యక్షులు కొల్లే తిరుపతయ్య, బెల్లే ఎల్లయ్య, శారద రాముడు, కేతేపల్లి అంజి, వజ్రం బాలయ్య, రామ్ మల్లయ్య, మల్లయ్య, దండు మాసయ్య, దండు రాములు, కుమ్మరి శివ, కుమ్మరి నరేష్, డాక్టర్ కురువ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి బీఆర్ఎస్ పార్టీ



అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు చేపట్టి వాటిని అమలుపరిచి తొమిది సంవత్సరాలలో ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం అందిందని, ఇంకా అందరి వారు ఉంటే వారికి గెలిచిన వెంటనే అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



'బీఎస్పీకి ఒక అవకాశం ఇవ్వండి'

తెలకపల్లి : బహుజన సమాజ్ పార్టీకి ఈ ఎన్నికల్లో ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని గట్టిరాయిపాకుల గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బండి పృథ్వీరాజ్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ మహిళ కన్వీనర్ సృజన, అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆర్.శివశంకర్, గ్రామ అధ్యక్షులు ఆలేటి శివుడు, రాజశేఖర్, శ్రీకాంత్, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వంగూరు : మండలంలోని రంగాపూర్ గ్రామంలో అశోక్ అనే యువకుడు అనారోగ్యంతో శనివారం చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి భరోసా కల్పించారు. అదే గ్రామానికి చెందిన యువజన సంఘం వారు కూడా రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు నరేందర్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ ఆనంద్ రెడ్డి, నరసింహారెడ్డి గ్రామ యువకులు ఉన్నారు.

ఎస్‌టీయూ జిల్లా కార్యవర్గం ఎన్నిక



కందనూలు : ఎస్‌టీయూటీఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. జిల్లా నూతన కార్యవర్గాన్ని వనపర్తి జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ ఎన్నికల అధికారిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.పర్వతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావించారు. ఎన్నికలు ముగిసిన వెంటనే బదిలీలు పదోన్నతులు చేపట్టాలని కోరారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్‌టీయూ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా సంఘం మురళి, మామిళ్ళ సుదర్శన్ ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా బి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎం.పర్వతరెడ్డి, కొత్త శ్రీధర్‌రావు, ఎస్.ఈశ్వర్, పి.సతీష్, కే.రమేష్, అనిల్ కుమార్ రెడ్డి, భోజరాజు, హనుమంతరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మారావులను ఎన్నుకున్నారు.

'క్రీడలు మానసిక ఉల్లాసనేస్తాయి'

వీపనగండ్ల : క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో దీపావళి పండుగ సందర్భంగా వీపీఎల్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను వీపనగండ్ల ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ నరసింహారెడ్డి కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా, మండల రైతు బంధు అద్యక్షులు మల్లయ్య యాదవ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ ప్రారంభించారు. గెలుపు ఓటములు స్ఫూర్తిగా తీసుకొని క్రీడలు ఆడాలని యువతకు పిలుపునిచ్చారు. క్రీడలతోపాటు చదువులో రాణించాలని యువకులకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నారాయణరెడ్డి, ఏటూరి కురుమయ్య, బాబు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం







నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజలు అధికార పార్టీకి అండగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. పట్టణంలోని రెండు, మూడవ వార్డులలో అధికార పార్టీ నాయకులతో కలిసి శనివారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ 10ఏండ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ప్రజలకు అర్థమయ్యే పద్ధతిలో చెబుతూ ముందుకు సాగారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి జైపాల్ యాదవ్‌ను వారి మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సైదులు గౌడ్, సీనియర్ నాయకులు జగదీష్, రవి, మనోహర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలకపల్లి : నాగర్‌కర్నూల్‌ను అభివృద్ధి చేసింది ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు, రైతులకు, కార్మికులకు సంక్షేమ ఫలాలు సాధ్యమని బీఆర్ఎస్ యువ నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి తనయుడు మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ డి.భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మండల కేంద్రంతో పలు గ్రామాలలో శనివారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని మండల నాయకులు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా మరోసారి మర్రి జనార్దన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణయ్య, ఎంపిటిసిలు లక్ష్మమ్మ, మండల సీనియర్ నాయకులు పెట్రోల్ రాములు, నరసింహ, పట్టణ అధ్యక్షులు సత్యం, ఎత్తపు రవి, పి.రాము, ఎండి.నదీమ్ పాల్గొన్నారు.

వంగూరు : మండలంలోని తిప్పారెడ్డిపల్లి, చౌదర్పల్లి లో జోరుగా ప్రచారాన్ని శనివారం మొదలుపెట్టారు. ప్రతిపక్షాలకు తిరుగులేకుండా కారు సర్కారు ప్రచారం తిప్పారెడ్డిపల్లి గ్రామంలో ముమ్మరంగ సాగుతుందని సర్పంచ్ వేముల శిరీష వెంకటేశ్వర్ రావు అన్నారు. కార్యక్రమంలో లాలు యాదవ్, పర్వతాలు, అంకు సురేందర్, ఆనంద్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం







నవతెలంగాణ-బల్మూరు

మండల కేంద్రం బల్మూరులో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల నాయకులు ఖదీర్, చంద్రమౌళి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌కి ఈసారి ఎన్నికల్లో ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలుపరిచేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ప్రజల నుండి వస్తున్న ప్రోత్సాహాన్ని బట్టి తెలుస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, రామ్ రెడ్డి, సాయిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండలం దేవదారికుంట తాండా గ్రామపంచాయతీ పరిధిలోని జయరాం తండాలో కాంగ్రెస్ ఎన్నికల ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న గ్రామ సీనియర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్లమల్ల ముద్దుబిడ్డ స్థానిక నేత కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మద్దతుగా జయరాం తాండా గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రధాన హామీలను, ఆరు గ్యారెంటీ స్కీములకు సంబంధించిన విషయాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు.

కందనూలు : మున్సిపాలిటీ పరిధిలో 24వ వార్డులో గడప గడపకు కాంగ్రెస్ పథకాలను వివరిస్తూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్, సలీం, పిడికిళ్ళ పాపమ్మ రాధాకృష్ణా, అయుబ్ ఖాన్, రేణు బాబు, మడిగేలా గోపల్, కౌన్సిలర్ కావాలి శ్రీనివాసులు, తీగల జగదీష్, నసీర్, ఖాజా, గౌస్, రాము, అశోక్, నిరంజన్, ఇస్మాయిల్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలకపల్లి : కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు..

నవతెలంగాణ-కల్వకుర్తి



చారకొండ మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకులు ఎస్‌కే.ముస్తఫా (ముజ్జు బాయ్) తన అనుచరులతో కలిసి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు ఎంపీ.నాసిర్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కసిరెడ్డి మాట్లాడుతూ జూపల్లి గ్రామంలో బలమైన నాయకునిగా ఉన్న ముస్తఫా కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి వెంకటయ్య యాదవ్, అజీమ్, రషీద్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలోని తాపీ మేస్త్రిలు, సివిల్ కాంట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు శనివారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు, సభ్యులు జీ.తిరుపతయ్య, బి.కురుమయ్య, వి.రాములు, బి.సాయిలు, జి.సైదులు, జి.శేఖర్, టి.రాములు, బి.మదిలేటి, జి.ఎల్లయ్య, బి.చంద్రయ్య, టి.రాములు, బి.చంద్రయ్య, వి.శ్రీను, జి.రాములు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మాజీ సింగల్ విండో అధ్యక్షులు డి.బాలస్వామి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, కల్వరాల, పుల్గర్‌చర్ల పలు గ్రామాలలో కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభా పురం నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, కొల్లాపూర్ కాంగ్రెస్ హయాంలోనే సిసి రోడ్లు, డ్రైనేజీలు, గ్రామాలకు బీటీ రోడ్లు, రైతులకు సాగునీరు, మార్కెట్ యార్డులు గోదాములు ఎన్నో అభివృద్ధి పనులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అభివృద్ధి చేపట్టారన్నారు. అభివృద్ధి చేసే వారికి కొల్లాపూర్ శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేయి గుర్తుకు ఓటు వేసి అధిక



మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకట రాజయ్య, చక్రా వెంకటేష్, అఖిల్, మధుగాని నరసింహ, రమేష్‌గౌడ్, డైరెక్టర్ పెంటయ్య, రాముడు, మదిగని నరసింహ, గోవర్ధనగిరి మాజీ ఎంపీటీసీ పెంటయ్య, కుమ్మరి వెంకటయ్య, సుధాకర్ రెడ్డి, బి.వెంకట స్వామి, చుక్క కర్ణాకర్ కమ్మరి స్వామి, గట్టు నారాయణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింతలలో శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఆత్మ కూరు మండల పరిధిలోని గుంటుపల్లి, మూలమల్ల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ గౌడ్, మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, గ్రామ సర్పంచ్ సుజాత ప్రకా ష్, మండల వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పిఎసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, లక్ష్మి కాంత్ రెడ్డి, నాయకులు వీరేశలింగం, గోపాల్ యాదవ్, అనిల్ కుమార్ గౌడ్, తుకారం నాయక్ పాల్గొన్నారు.

అమరచింతలో.. 6వ వార్డులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బలపరిచి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు ఏపీ.రాజేందర్, నాయకులు, కౌన్సిలర్ రాజకుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అవకాశం కోసం కాంగ్రెస్ ఆరాటపడుతుంది

- ప్రజా సంక్షేమ కోసం బీఆర్ఎస్ కొనసాగుతుంది
- దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో స్వార్థ అవకాశాల కోసం కాంగ్రెస్ నాయకులు పాకులాడుతున్నారని దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మదనాపురం, గోవిందహళ్లి, దంతనూర్, శంకరమ్మ పేట, తిర్మలాయపల్లె, రామన్ పాడ్ గ్రామాలలో శనివారం చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్‌తో గోస పడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ లేకపోతే సంక్షేమం జరిగేది కాదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విదంగా పథకాలను చేపట్టి అభివృద్ధి చేస్తుంటే కాంగ్రెస్ మాత్రం నిత్యం బురద చల్లడం సిగ్గచేటన్నారు. దేవరకద్ర నియోజకవర్గాన్ని అందరి కృషితో అభివృద్ధి పరచుకున్నామని సూచించారు. మదనాపురం మండల ఏర్పాటులో బాగస్వామి అయినందుకు చాలా సంతోషంగా ఉందని, అన్ని వనరులతో మండలం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలందరూ తమపై ఆశీసులు చూపాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ నేత కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఏండ్ల తరబడి పనిచేసిన వాళ్లకు కాంగ్రెస్ పార్టీలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వల్ల గౌరవం లేకుండా పోతోందని.. పార్టీని బ్రష్టు పట్టించేందుకు చంద్రబాబు వారధిగా అడుగుపెట్టి అల్లకల్లోలం అయిందన్నారు.

దేవరకద్ర నియోజకవర్గంలో తమ అనుచరులకు రేవంత్ రెడ్డి టికెట్లను కేటాయించా రన్నారు. అలాంటి వ్యక్తికి నియోజకవర్గ ప్రజల మీద అభిమానాలు లేవని కులాలను దూషిస్తూ, మర్యాదలు లేకుండా ప్రవర్తించే చీడ పురుగని ఎద్దేవా చేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి కొనసాగి ప్రజల మధ్య మంచి ఆప్యాయతలు పొందారని అభివృద్ధి బాటలో దేవరకద్రను నడిపి అలుపెరుగని నాయకుడిగా పేరు పొందారని కొనియాడారు. అలాంటి మచ్చలేని నాయకుడి ని



ప్రజలందరూ ఆశీర్వదించి భారీ మెజారిటీతో మూడోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపిపి జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ, జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ, మండల అధ్యక్షులు బిట్లీ యాదగిరి, వైస్ ఎంపిపి యాదమ్మ,కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, వడ్డే రాములు, నాగన్న యాదవ్, సర్పంచులు రామ్ నారాయణ, శ్రీనివాసులు, శ్రావణిజమ్ములు, పద్మమ్మ అంజన్న, శారద కృష్ణ, కురుమూర్తి, ఎంపిటిసి సరస్వతి ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులు, పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Odla Brahmaiah Chary S/o Odla Veerasyna, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 12-11-2023 నుండి 18-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The plot No.469 in Sy.No.58/అ4,58/ఆ4,58/ఇ4,58/ఈ4,58/ఉ4,58/ఊ4,58/ఋ4,58/ౠ4,58/ఌ4,58/ౡ4,58/ఎ4,58/అ,58/ఆ,58/ఇ,58/ఈ,58/ఉ,58/ఊ,58/ఋ,58/ౠ,58/ఌ,58/ౡ,58/ఎ,58/అ1,58/ఆ1,58/ఇ1,58/ఈ1,58/ఉ1,58/ఊ1,58/ఋ1,58/ౠ1,58/ఌ1,58/ౡ1,58/ఎ1 total extent of 88.88 Square yards situated at Uttanur village,of Ieeja Mandal,Jogulamba Gadwal District,. **bounded by:**

East: Plot No.468
West: Plot No.470
North: Plot No.458
South:20'feets Road

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు S.Siddu S/o S.Anjaneyulu, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 12-11-2023 నుండి 18-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The plot No.24 in Sy.No.66 total extent of 111.1 Square Yards situated at ieeja Town Jogulamba Gadwal District,.**boundedby :**

East: remaining plot
West: Road
North: Plot No.23 S.G.Buddappa
South:plot no.25

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Ambati Lalithamma W/o Ambati Myboos, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 12-11-2023 నుండి 18-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

H.No.8-115 in a plot with plot area 557.63 Sq.yards,(137.6x36.6)with RCC roof plinth area 524.97 sq.feet,with Assessment no.320580201412 situated at Kethepally village,pangal mandal,Wanaparthy dist., **bounded by:**

East: Wanaparthy to Kollapur R & B road.
West: House of Aejju Chinna Balapeeru.
North:open place of Venkataswamy.
South:CC road

B.GOPALREDDI,
ADVOCATE,
VALLABHNAGAR
WANAPARTHY
9490007106

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Beri Yadagiri Yadav S/o Beri Krushnaiah Yadav, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 12-11-2023 నుండి 18-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

H.No.2-101 in a plot with plot area 208.61 Sq.yards,with RCC roof plinth area 550.73 sq.feet,with Assessment no. 496 situated at Rechinthala village,Atmakur mandal, Wanaparthy dist., **bounded by;**

East:3 feet Seri & open place of Beri Bazaranna.
West: House & open place of B.Venkateshwar Reddy.
North:20 feet wide road.
South: House of B.Bagawanth Reddy.

B.GOPALREDDI,
ADVOCATE,
VALLABHNAGAR
WANAPARTHY
9490007106

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Gunamoni Rajitha W/o Gunamoni Shiva Kumar, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 12-11-2023 నుండి 18-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

plot no.42 with plot area 133.33 Sq.yards,(40x30)in sy.no.395/C,situated at Thadiparthy village Thadiparthy (Narsingaipally) village.Gopalet mandal Wanaparthy dist., **bounded by;**

East:20 feet road
West:plot no.41
North:plot no.43
South:other's plot.

B.GOPALREDDI,
ADVOCATE,
VALLABHNAGAR
WANAPARTHY
9490007106

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Dureddy Mahesh @ D.Mahesh Reddy S/o Dureddy Goving Reedy,వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 12-11-2023 నుండి 18-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Dismantled house No.4-56/M,eastern part open place,admeasuring 100 sq.yards situated within the limits of Naganool village,Nagarkurnool Mandal & Dist.,**bounded by:**

East: House of J.Anjaneyulu
West:H.No 4-56M western part
North: Road
South: House of J.Shiva

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు H.Karuna Babu S/o Houdckari Nagender,వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 12-11-2023 నుండి 18-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot No.29 part,in sy.no 117/Vu,admeasuring 100 sq.yards situated within the limits of Naganool village,Nagarkurnool Mandal & Dist.,**bounded by:**

East: 20 ft Road
West: plot no.30
North:plot no.18
South:plot no.29 part

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Lodde Ramesh S/o Lodde pedda Ushanna,@ Ushanna,వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 12-11-2023 నుండి 18-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House No.2-29.admeasuring 86.75 sq.yards RCC roof plinth area 457.6 sq.fts.,along with open place,situated within the limits of Thudukurthy village,Nagarkurnool Mandal & Dist.,**bounded by:**

East: Road
West: House of C.Raju
North: House of Kurva Pervathalu
South: House of Chandraiah

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Ganganamoni Kurmaiah S/o Ganganamoni Ramulu,వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 12-11-2023 నుండి 18-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House No.13-151/C,admeasuring 106 sq.yards situated within the limits of Bijinepally Village & Mandal, Dist., **bounded by:**

East: 20 ft Road
West:R & B road
North:plot of Vendor
South: House of G.Laxmi

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Bolle Thirupathamma W/o Kondaiah,వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 12-11-2023 నుండి 18-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot No.05,in sy.no.242/A2,249/A2,admeasuring 118.22 sq.yards situated within the limits of Naganool Village,Nagarkurnool Mandal & Dist., **bounded by:**

East: land of others
West:25 ft road
North:plot of no. 06
South:plot of no. 04

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

13న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రోడ్ షో



నవతెలంగాణ-గండీడ్

కుల్కచర్ల మండలానికి 13వ తేవన రానున్న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహిస్తున్నట్లు పరిగి నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి ఆదేశాను సారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ శనివారం విలేకరుల సమావేశంలో మండల నాయకులు, ఆయా గ్రామాల కార్యకర్తలు, అభిమానులు, హాజరై కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని కోరారు.

సరిహద్దు చెక్‌పోస్ట్‌ల పరిశీలన



నవతెలంగాణ-నారాయణపేట టౌన్

30న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నారాయణ పేట జిల్లా పోలీస్ అబ్జర్వర్ డీఐజీ ధ్రువ్ శనివారం నారాయణపేట జిల్లాలోని జిలాల్‌పూర్, ఏక్లాస్‌పూర్, కాన్‌కుర్తి, సమస్తపూర్, ఉజ్జేల్లి సరిహద్దు రాష్ట్ర చెక్ పోస్టులను పరిశీలించారు. అక్కడ పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు ఏ విధంగా విధులు నిర్వర్తిస్తున్నారు. వాహనాల తనిఖీల రికార్డుల నమోదు ఏ విధంగా చేస్తున్నారు. తనిఖీల సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాహనాల తనిఖీ రిజిష్టర్‌ను పరిశీలించారు. చెక్‌పోస్టు దగ్గర అధికారులు సమ న్వయంతో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు.



ఊట్కూర్ : సాధారణ అసెంబ్లీ ఎన్నికలు 2023 సందర్భంగా పోలీస్ అబ్జర్వర్ డీఐజీ ధ్రువ్ మండల పరిధిలోని సమస్తపూర్ గ్రామ, సరిహద్దు రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను ఆయన పరిశీలించారు. అక్కడ పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు ఏ విధంగా విధులు నిర్వర్తిస్తున్నారు. వాహనాల తనిఖీల రికార్డుల నమోదు ఏ విధంగా చేస్తున్నారని పరిశీలించారు. తనిఖీల సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకొని వాహనాల తనిఖీ రిజిష్టర్‌ను పరిశీలించారు. చెక్‌పోస్ట్ దగ్గర అధికారులు సమన్వయంతో ఉండి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు.

ఎన్నికల సఘం నిబంధనలపై వీడియో కాన్ఫరెన్స్



నారాయణపేట టౌన్ : సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భం గా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు డీసీఆర్బీ, డీఎస్పీ వెంకటే శ్వరరావు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా జరిగే లా చూడాలని జిల్లాలో ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుం డా ముందస్తు జాగ్రత్తలు, తీసుకోవలసిన చర్యల గురించి, కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల గురించి వివరించారు. జిల్లా పరిధిలో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని, అక్రమ నగదు, మద్యం ఇతర విలువైన వస్తువుల రవాణాను అరికట్టలని, సరిహద్దు చెక్ పోస్టుల దగ్గర ప్రకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు, చెక్ పోస్టుల దగ్గర ప్రతి వాహనానీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారినీ బైండోవర్ చేయాలని, అన్ని రాజకీయ పార్టీలకు సామన న్యాయం అందించాలని, ఎన్నికల ప్రచా రం కోసం వచ్చే ముఖ్యమైన నాయకులకు తగిన బందోబస్తు ఏర్పా టు చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర సాయుధ బలగా లకు సరైన సూచనలు అందించి వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీసు అధికారుల సందేహాలను నివృత్తి చేశా రు. కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ ఎస్సై శ్రీనయ్య, ఎస్‌హెచ్‌ఓలు, స్టేషన్ రైటర్లు మొదలగు వారు పాల్గొన్నారు.

'ఎన్నికల ఫిర్యాదులను నేరుగా తెలిపే అవకాశం'

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజక వర్గం, 81 నియోజకవర్గం అభ్యర్థులకు సంబంచిన ఏదైనా ఫిర్యాదులు ఉంటే నేరుగా కానీ ఫోన్లో అయినా తెలియ జేయవచ్చని కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించిన సాధా రనణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మిథిలేష్ మిశ్రా శనివా రం ఒక ప్రకటనలో కోరారు. అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన ఫిర్యాదులు ఏవైన ఉన్నట్లైతే తనకు తెలియజేయాలన్నారు. సాధారణ శాసనసభ ఎన్నికల దృష్ట్యా నాగర్‌కర్నూలు నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే, వాటిని స్వయంగా స్వీకరించడానికి ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు కొల్లాపూర్ సోమశిలలోని పర్యాటక వసతి గృహం (తెలంగాణ టూరిజం రెస్ట్ హౌస్)లో అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అదే విధంగా తన ఫోన్ నెంబర్ 8977061896 ద్వారా కూడా ఫిర్యాదు చేయ వచ్చున్నారు. తనకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్య లు తీసుకుంటానని పేర్కొ న్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయం గా లేదా ఫోన్ ద్వారా ఫిర్యా దులు చేయవచ్చని నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మిథిలేష్ మిశ్రా తెలిపారు.



అచ్చంపేట : అచ్చంపేట 82 అసెంబ్లీ నియోజక వర్గం, 85 అసెంబ్లీ కొల్లాపూర్ ఈ రెండు నియోజకవర్గాల అభ్యర్థులకు సంబంచిన ఏదైనా ఫిర్యాదులు ఉంటే నేరుగా కానీ ఫోన్లో అయినా తెలియజేయవచ్చని కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించిన జనరల్ అబ్జర్వర్ సతీష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా నాగర్‌కర్నూలు జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే, వాటిని స్వయంగా స్వీకరించడానికి కొల్లాపూర్ ఫిర్యాదులపై ఉదయం 11 గంటల నుంచి 12గంటల వరకు కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో, అచ్చంపేట నియోజకవర్గ ఫిర్యాదులకై అచ్చంపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు ప్రభు త్వ పని దినాలలో అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అదే విధంగా ఫోన్ నెంబర్ 8977061895 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని, తనకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చునని ఆయా నియోజకవర్గాల ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సతీష్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

6 గ్యారంటీ పథకాలతో ప్రజలకు మేలు

- **కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి**

నవతెలంగాణ-కల్వకుర్తి

ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు తండోపతండాలుగా హాజరై బ్రహ్మరథం పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలంలోని పడమటి తండా, తాళ్లగుట్ట తాండ, పాతకోట తండా, చుక్కాపూర్ గ్రామాలలో శనివారం ఆయన ఎన్నికల ప్రచా రంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చుక్కాపూర్ గ్రామా నికి చెందిన అధికార పార్టీ సర్పంచ్, ఉపసర్పంచ్ తోపాటు పలువురు వార్డు సభ్యులు కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితుల య్యారని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి నిర్ణయించు కున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చేయడం చేతకాని ఎమ్మెల్యే మరోసారి గెలిస్తే ఆయన మరింత అభివృద్ధి చేస్తాననడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు ప్రతినెల మహాలక్ష్మి పథ కం ద్వారా 2500 చెల్లిస్తామన్నారు. 200 యూనిట్లలోపు విద్యుత్తు ఉపయో గించే గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందిస్తా మన్నారు. 500కే వంటగ్యాస్ సిలిండర్ అందించి మహిళ లకు అండగా నిలుస్తామని చెప్పారు. మహిళలందరికీ ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయా ణించే సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొంది న వెంటనే నియోజకవర్గంలో సాగు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి





చేయించి రైతు పొలాలలో కృష్ణా జలాలు పారిస్తామన్నా రు. పాలమూరు ఎత్తిపోతల పథకా న్ని సైతం త్వరితగ తిన పూర్తి చేయించి నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. బీజేపీ నాయ కులు కల్లబొల్లి కబుర్లు చెబుతూ ప్రజలను మోసం చేసేం దుకు ప్రయత్ని స్తున్నారన్నారు. పదేళ్లపాటు కల్వకుర్తి అభివృద్ధి గురించి పట్టించుకోని బీజేపీ నాయకులు ఇప్పుడు వారు గెలిస్తే రైల్వేలైన్ తెస్తామని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నా రు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభు త్వం ఈ రైల్వేలైన్ గురించి ఇప్పటి వరకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయ కులను నమ్మి ఓట్లేస్తే నియోజకవర్గం అభివృద్ధి విషయం లో మరింత వెనుకబడిపోతుందని ఆయన అన్నారు. ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను నియోజకవర్గంలో మెజార్టీతో గెలిపించాలన్నారు.

షాక్ సర్క్యూట్‌తో హార్డ్‌వేర్ షాపు దగ్ధం

- **రూ.60 లక్షల ఆస్తి నష్టం**

నవతెలంగాణ-కోస్గి

ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్తో హార్డ్వేర్ షాపు(గృహోపకరణాల దుకాణం) దగ్ధమై రూ.60లక్షల ఆస్తి నష్టం సంభవించిన సంఘటన శుక్రవారం రాత్రి మున్సి పాలిటీ కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితులు కథనం మేరకు హేమ్యా నాయక్ రాథోడ్ మున్సిపాలిటీ కేంద్రం లోని తాండూర్ రోడ్డులో మూడు అంతస్తుల





భవనాన్ని నిర్మించుకొని అందులో బాలాజీ ట్రేడర్స్ పేరుతో హార్డ్‌వేర్ షాపును నాలుగు సంవత్సరాలుగా నడుపుతున్నాడు. శుక్ర వారం రాత్రి ఎప్పటిలాగే దుకాణాన్ని మూసివేసి భవనం పై అంతస్తులో కుటుంబ సభ్యులతో నిద్రిస్తున్నారు. రాత్రి 3గంటల సమయంలో హార్డ్‌వేర్ షాపు నుండి దట్టంగా పోగలు రావడంతో సభ్యులందరూ భయపడి టెర్రస్ పైకి వెళ్లారు. పోలీసులకు, ఫైర్ ఇంజ న్లకు సమాచారాన్ని ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలా నికి చేరుకొని బాధితులను కాపాడారు. అరగంట తరు వాత కొడంగల్ నుండి వచ్చిన ఫైర్ ఇంజన్, అధికారులు మంటలను ఆర్పారు. షెడ్డులో ఉంచిన ఎర్టిగా కారు సైతం మంటలు అంటుకున్నాయి. సుమారు రూ.60 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు.

బాధితులకు కాంగ్రెస్ నేత పరమార్శ..

మున్సిపాలిటీ కేంద్రంలోని బాలాజీ హార్డ్‌వేర్ షాప్ దగ్ధమైంది. ఈ సంఘటన తెలుసుకున్న కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తిరుపతి రెడ్డి బాధితులను పరామర్శించారు. షాపుకు వెళ్లి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.



తెలంగాణ రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

- **తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం**
- **బీఆర్ఎస్ మేనిఫెస్టో పేదలకు గొప్పవరం**

నవతెలంగాణ-ధరూర్

మండలంలో ఎన్నికల ప్రచారంలో గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని చిన్నపాడు గ్రామంలో ఎన్నికల ప్రచా రంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ బలపరిచిన, గద్వాల అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామంలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. కనుమరుగవుతున్న కులవృత్తులకు



ప్రభుత్వం చేయూతనిచ్చిందన్నారు. వలస వాదులను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటారో స్థానిక నాయకుడు ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. 60ఏండ్లలో సాధ్యం కానీ అభివృద్ధి 9ఏండ్లలో తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమైనదన్నారు. ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్షుడు డి.ఆర్.విజయ్, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు ఈశ్వరయ్య, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, సర్పంచ్, ఎంపిటిసి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ నెంబర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, ఎస్సీసెల్ అధ్యక్షుడు అబ్రహం, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్ సుధాకర్ రెడ్డి, విజయ రెడ్డి, రాజా రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, సురేందర్ రెడ్డి, డి.ఆర్.శ్రీధర్, సుధాకర్ రెడ్డి, రామన్న వెంకటరామి రెడ్డి, రఘునాథ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.